# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- సర్పంచ్ లను సన్మానించిన మంత్రులు



**వెంకటాపురం మార్చి01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం పేదల కోసం శ్రమించి వాళ్ల సంక్షేమం కోసం పాటుపడుతుందని రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం పంచాయతీరాజ్,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,ఎంపీ బలరాం నాయక్,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పర్యటించారు.శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
సోమవారం | 2 | మార్చి | 2026 ◆ పేజీలు : 10



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- పేదోడి కలను సాకారం చేస్తున్నా ప్రజా ప్రభుత్వం.
- మంజూరు చేసిన ఇండ్లను త్వరిత గతిన నిర్మాణం పూర్తి చేయాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజాజ్యోతి :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ప్రజా ప్రభుత్వం పేద వారికి కలలను సాకారం చేస్తుందని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అన సూయ సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం మండలం కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ లో మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రా లను, ఏటూరు నాగారం మండలనికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని పేదవాడి కలను సకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కొండాయి గ్రామంలో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయల నిధులతో పటిష్టంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులు కొన సాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉంటే

మిగతా 2 లో...



# సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో తాగునీటి కటకట..!!

- తాగు నీటి కోసం తండ్లాడిన హాస్టల్ విద్యార్థులు
- పట్టించుకోని వార్డెన్స్, అధ్యాపకులు, ప్రిన్సిపాల్
- జిల్లా అధికారులు హాస్టల్ ను సందర్శించకపోవడమే కారణమా..!

**దామెర, మార్చి 01 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ శివారులోని ఎస్విఐటి ఇంజనీరింగ్ కాలేజీ క్యాంపస్ లో మూడు హాస్టల్స్ రెంట్ కు కొనసాగుతున్నాయి. ఈ మూడు హాస్టల్స్ లో ఎప్పుడూ సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యార్థుల మధ్య గ్రూప్ తగాదాలు, తాగు నీటి సమస్య వంటి సమస్యలు వస్తున్నాయి. హాస్టల్ సిబ్బంది ఎన్నో సమస్యలు బయటకు రాకుండా గొప్యంగా ఉంచుతున్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేక పోవటం వలన సమస్యలు వస్తున్నాయని తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాంఘిక సంక్షేమ గురుకులం, ఎం జె పి గురుకులం,

మిగతా 2 లో...

# జనగామ కు విచ్చేసిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి

- జిల్లా కేంద్రంలో షీ టీం, భరోసా సెంటర్ కార్యాలయాల ప్రారంభం.



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 01 (ప్రజా జ్యోతి) :** జనగామ జిల్లా కేంద్రంలో షీ టీం, భరోసా సెంటర్ కార్యాలయాల ను తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీతో పాటు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హాజరయ్యారు. డీజీపీ నగరానికి విచ్చేసిన సందర్భంగా జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. బాధితులకు బరోసా సెంటర్ల ద్వారా మానసిక భరోసా కలుగుతుందని డీజీపీ శివదర్ రెడ్డి అన్నారు. బాధితులు చాలాసార్లు జరిగిన ఘటనలను పోలీసులకు పూర్తిగా వెల్లడించలేకపోవచ్చనీ, వారికి ముందుగా మానసిక ధైర్యం కల్పించడం అత్యంత అవసరమని డీజీపీ శివదర్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బరోసా సెంటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. బాధితులు భయంతో, ఒత్తిడితో, సామాజిక పరమైన కారణాలతో వివరాలు చెప్పడంలో వెనుకంజ వేయ వచ్చని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ప్రత్యేక శిక్షణ పొందిన సైకాలజిస్టులు, కౌన్సిలర్లు వారికి

మిగతా 2 లో...

# పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న ప్రభుత్వం

- - రాష్ట్ర పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- - అభివృద్ధి పనులకు శంకు స్థాపన
- - ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి




**వరంగల్ సిటీ, మార్చి 1(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని నిరుపేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సాకారం చేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆదివారం బల్దియా పరిధి 11 వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయల వ్యయంతో మట్వాడా

మిగతా 2 లో...

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు



(మొదటి పేజీ తరువాయి...)

ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. కొండాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతంలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ములుగు ప్రాంతాన్ని గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా సంక్షేమ పథకాలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఏటూరు నాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ తో కలిసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎవరైనా బాల్యవివాహాలు చేయడానికి, చేసుకోవడానికి సిద్ధపడిన జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, డి పి ఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి...)

ఈద్గా పునరుద్దరణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్ పాయి లతో కలసి శంకుస్థాపన చేశారు. వరంగల్ నగరంలోని ప్రముఖ కూడలి ఎం జి ఎం జంక్షన్ వద్ద రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించిన “తల్లి చేతి తొడుగులో శిశువు” శిశు సంరక్షణ ప్రతిమను నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు. అదే విధంగా బల్దియా పరిధిలోని 40వ డివిజన్ లో స్టాంప్ డ్యూటీ నిధులు రూ. 1.40 కోట్లు వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, ఉర్స్ స్మశానవాటిక, అసంపూర్తిగా ఉన్న గౌడ సంఘ భవనం మరియు మైనారిటీ కమ్యూనిటీ హాల్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. అదేవిధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని జీడబ్ల్యూఎంసీ పరిధి 12వ, 33వ డివిజన్లలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దేశాయిపేట్ తుమ్మలకుంట ప్రాంతానికి చెందిన లబ్ధిదారులు ఆడెపు కల్పన–ప్రవీణ్ కుమార్ దంపతులకు, అలాగే పెరకవాడలోని నరహరిశెట్టి రమాదేవి కుటుంబ సభ్యులకు మంత్రి స్వయంగా నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటి పునాదిపై కొత్త ఆశలు నాటుకున్న ఈ క్షణాలు కుటుంబ సభ్యులను భావోద్వేగానికి గురిచేశాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వరంగల్ పశ్చిమ మరియు తూర్పు నియోజకవర్గాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ హయాంలో నిర్మించిన ఇండ్లు ఇప్పటికీ గ్రామాల్లో కనిపిస్తాయని, అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా గృహనిర్మాణ కార్యక్రమాలు జరిగాయని అన్నారు. సొంతిల్లు కేవలం గోడలు, పైకప్పు మాత్రమే కాకుండా భద్రత, గౌరవం, భవిష్యత్తుపై నమ్మకం అని మంత్రి తెలిపారు. మహిళలకు గృహ హక్కు కల్పించడం ద్వారా కుటుంబ స్థిరత్వం పెరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, ఉమా దామోదర్ యాదవ్, విజయలక్ష్మి సురేందర్, జిల్లా ఇంచార్జి హోసింగ్ పిడీ వాణిశ్రీ, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, తహశీల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో తాగునీటి కటకట..!!

(మొదటి పేజీ తరువాయి...)

మైనార్టీ గురుకులం ఈ మూడు ఉన్నప్పటికీ కేవలం ఒక సోషల్ వెల్ఫేర్ గురుకులంలోనే ఎప్పటికీ నీటి సమస్య వస్తుందని విద్యార్థులు అంటున్నారు. హనుమకొండ జిల్లాలోని దామెర మండలంలోని ఓగులాపూర్ సమీపంలో దర్గా దగ్గర ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల యందు త్రాగునీరు రాక విద్యార్థులు తాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఆదివారం రోజు కావటంతో విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ కు వచ్చి పరిస్థితి చూసినప్పటికీ గురుకుల పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు తాగు నీరు లేక పోవడంతో తల్లిదండ్రులు బయటికి వెళ్లి బాటిల్ ద్వారా నీటిని తీసుకువచ్చి విద్యార్థుల దాహం తీర్చారు. ఇంత తాగునీటి ఇబ్బంది ఉన్నా కూడా ప్రిన్సిపాల్ గాని ఉపాధ్యాయులు గాని త్రాగునీరు ఏర్పాటు చేయకపోవడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై మండిపడుతున్నారు. ప్రతి రోజు హాస్టల్లో మా పిల్లల పరిస్థితి



ఏంటి అని వారు వాపోతున్నారు. తల్లిదండ్రులు వచ్చినప్పుడు మంచి నీరు లేకుంటే రోజు ఎలా ఉంటాయో లేదో అని మాకు సందేహం కలుగుతుందని తల్లిదండ్రులు అంటున్నారు. ఎస్బిఐటి క్యాంపస్ లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులం, ఎం జె పి గురుకులం, మైనార్టీ గురుకులం ఈ మూడు ఉన్నప్పటికీ కేవలం ఒక సోషల్ వెల్ఫేర్ గురుకులంలోనే ఎప్పటికీ నీటి సమస్య వస్తుందని విద్యార్థులు అంటున్నారు. తీవ్రమైన నీటి సమస్యతో విద్యార్థులు దాహం అవడంతో అదే క్యాంపస్ లో ఉన్న ఎం జె పి గురుకుల పాఠశాలకు వెళితే అక్కడ ఉన్న అటెండర్స్ స్వీపర్సు విద్యార్థులను మా హాస్టల్ కు రావద్దు.. మా హాస్టల్లో ఉన్న నీరు మీరు తీసుకెళ్లద్దని విద్యార్థుల బెదిరిస్తున్నారు. వారి దగ్గర ఉన్న వాటర్ బాటిల్ సైతం గుంజుకుంటూ వెళ్లగొడుతున్నారు. ఇదేమి పరిస్థితి అని అక్కడే ఉన్న సిబ్బందిని అడిగే ప్రయత్నం చేయగా.. ఒక్క రోజు బోరు నీళ్లు తాగితే ఏమవుతుందని దాట వేస్తున్నారు. ఇదేమి పరిస్థితి అని అక్కడే ఉన్న తల్లిదండ్రులు వారిని నిలదీస్తే ఆ విద్యార్థులు మా హాస్టల్ కు రావద్దు వచ్చి నీరు తీసుకెళ్లొద్దు అని వారు హెచ్చరిస్తున్నారు ఇది ఈ విషయంపై సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో డ్యూటీలో ఉన్న ఉపాధ్యాయుని అడగగా అది మాకు తెలియదు వాచ్మెన్ అడగండి లేదంటే ప్రిన్సిపాల్ కు తెలియజేయండి ఆ డ్యూటీ మాది కాదని వారు తెలిపారు ఒక్క రోజు విద్యార్థులు మినరల్ వాటర్ తాగకుంటే ఏమవుతుందని బోరు నీళ్లు తాగితే ఏమైతది అని ఆయన బదులిచ్చాడు అక్కడే ఉన్నా హాస్టల్ వాచ్మెన్ అజయ్ ని అడగ్గ నేనొక్కడిని ఏం చేయను నాకు ఎవరు సహకరిస్తే లేరు కొందరు విద్యార్థులు పైపులు పగలగొట్టడంతో ఈ సమస్య ఏర్పడిందని దీనికి నేనేం చేయాలి అని ఆయన బదులిచ్చారు ఏది ఏమైనా విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించకపోతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని జిల్లా అధికారులు ఒకసారైనా సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

సయ్యద్ హుస్సేన్ తల్లి మరణించిన వార్త తెలిసి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కాఫెడ్ సంస్థ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వెంకటాపురం, వాజేడు మండలాల నూతన సర్పంచుల సన్మాన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..గ్రామపంచాయతీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు సమన్వయంతో పంచాయతీలకు మంజూరైన నిధులను ప్రణాళిక బద్ధంగా ఖర్చుచేసి గ్రామాలకు మంచి పాలన అందించాలని అన్నారు. మహిళా సంఘాలకు కొత్తగా మంజూరైన వివో బిల్డింగులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు మండల ప్రజలకు వాగ్దానం చేసిన ప్రకారం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, సిసి రోడ్లు, డ్రైనేజీలు పెట్టించే బాధ్యత నాదేనని, ఆర్థిక శాఖ వద్ద ఎస్టమేషన్ ఉందని తొందర్లోనే ఓపెనింగ్ కు అందరం కలిసి వస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఆనాటి దొర పాలనకు ఈనాటి ప్రజా ప్రభుత్వానికి ఎంత తేడా ఉందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అప్పటి ప్రభుత్వంలో ఏజెన్సీ గ్రామాలు ఎంత వివక్షకు గురయ్యాయో దాన్ని మరిపించాలనే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకున్న పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలు ఏర్పాటుచేసి ముందుకు సాగుతుందని, దాంట్లో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అయితే వాజేడు మండలంతో పోల్చుకుంటే మొదటి విడతలో కేటాయించిన ఇండ్లకు సంబంధించి ఈ మండలంలో అతి తక్కువగా మంజూరయ్యాయని నియోజకవర్గ ఎమ్మెల్యే, స్థానిక నాయకులు తెలిపారని అన్నారు. ఏప్రిల్ మాసంలో విడుదలయ్యే ఇందిరమ్మ ఇండ్లు ఈ మండలానికి ఎక్కువ మొత్తంలో మంజూరయ్యే విధంగా చూస్తానని అన్నారు. ఇంకా రెండు మూడు విడతలుగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిర ఇల్లు అందిస్తామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతంలో పాలెంవాగు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పది సంవత్సరాల పాటు పాలించిన పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు దోసుకున్నారు తప్ప ఈ ప్రాంతం ప్రాజెక్టుపై దృష్టి కూడా పెట్టలేదని అన్నారు. పాలెంవాగు ప్రాజెక్టు నుండి పది పదిహేను వేల ఎకరాలకు నీరు అందాల్సి ఉండగా ప్రస్తుతం నాలుగైదు ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందని మా దృష్టికి వచ్చిందని, ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి తొందర్లోనే పాలెంవాగు పనులు, ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న రహదారి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఈ మండలానికి జూనియర్ కాలేజీ కావాలని అడిగిందే తడవుగా మంజూరు చేయించానని అలాగే కాలేజీకి పెర్మనెంట్ బిల్డింగులు కూడా మంజూరు చేస్తానని పేర్కొన్నారు. అనంతరం సర్పంచులకు పట్టు వస్త్రాలను ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, బాలసాని వేణు, మన్యం సునీల్, మాజీ జడ్పి టిసి పాయం రమణ, పల్నాటి నాగేశ్వరరావు, వాజేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## జనగామ కు విచ్చేసిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)

సరైన మార్గనిర్దేశం చేసి, నమ్మకం కల్పిస్తారని చెప్పారు. దీంతో వారు నిజాలను ధైర్యంగా వెల్లడించే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. ఈ ప్రక్రియలో పోలీసుల పాత్ర కంటే బరోసా సెంటర్ల పాత్ర ఎక్కువగా ఉంటుందని డీజీపీ స్పష్టం చేశారు. బాధితులకు భరోసా, సైకాలజికల్ సపోర్ట్ అందించడం ద్వారా న్యాయం దిశగా ముందుకు సాగడం సులభమవుతుందని అన్నారు. రాష్ట్రంలోని బరోసా కేంద్రాలను మరింత బలోపేతం చేసి, అవసరమైన సిబ్బంది, సౌకర్యాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఫ్రీడం కుకింగ్ ఆయిల్ సంస్థ సౌజన్యంతో బరోసా కేంద్ర భవనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పీఏడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

**చికిత్స ఆలస్యం అయితే కాలు కోయాల్సిన ప్రమాదం**

**డా. ఎస్. శ్రీకాంత్ రాజు**




**హన్మకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 01, (ప్రజా జ్యోతి):** డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గించే పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడి)పై అవగాహన అత్యవసరమని యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్కులర్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్ డా. ఎస్. శ్రీకాంత్ రాజు తెలిపారు. ఆదివారం వరంగల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్నవారిలో పీఏడి సమస్య వేగంగా పెరుగుతోందని, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల దెబ్బతినే సమస్య కారణంగా కొందరికి నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తప్రసరణ పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షల ద్వారా సమస్యను ముందుగానే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్తంలో చక్కెర స్థాయిలను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని సూచించారు. అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, చిన్న గాయాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్‌పీడీసీఎల్ సి.ఎం.డి వరుణ్ రెడ్డి దంపతులు





**హనుమకొండ మార్చి 01 (ప్రజా జ్యోతి )**వరంగల్ మహానగరంలోని చారిత్రాత్మక శ్రీ భద్రకాళీ దేవస్థానంను ఆదివారం ఉదయం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బజ్ పాయ్, ఎన్‌పీడీసీఎల్ సి.ఎం.డి శ్రీ వరుణ్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, ధర్మకర్తల తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మూగా శ్రీనివాసరావులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు.ముందుగా ఆదిశంకరాచార్యులు మరియు వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం అందజేసి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు సమర్పించారు. అని భద్రకాళీ దేవస్థానం కార్య నిర్వహణాధికారి
రామల సునీత తెలియజేశారు.

## ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు

**ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం - గంగారపు శ్రీనివాస్ మాదిగ**



**ధర్మసాగర్, ఫిబ్రవరి01(ప్రజాజ్యోతి )**ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎమ్మార్పీస్ జిల్లా అధికార ప్రతినిది గంగారపు శ్రీనివాస్ పాల్గొని ముందుగా అమరవీరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్ల కన్నీటి నివాళుల అర్పించారు.ఆది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చింది. ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు . ఈరోజు సాధించిన వర్గీకరణ ఫలాలను భవిష్యత్తు తరాలకు అందిస్తున్నటువంటి మీ త్యాగాల అమరత్వానికి జోహార్లు అర్పిస్తూ జాతి యావత్తు మీ యొక్క ఆశయాలతో ముందుకు సాగుతూ జాతీయా వత్తు మిమ్మల్ని స్మరిస్తూ జీవితాంతం రుణపడి ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు పుట్ట సుధాకర్, మాచర్ల బాబు మాదిగ, ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, ఎమ్మార్పీస్ మండల సీనియర్ నాయకులు కొట్టె శివ మాదిగ, కట్కూరి గోపాల్ రెడ్డి మంద కృష్ణమాదిగ అభిమాని,గంగారపు రాజేందర్ మాదిగ ఎమ్మార్పీస్ సీనియర్ నాయకులు, పుట్ట ప్రణయ భాస్కర్, బొక్క రమేష్ మాదిగ,ఎండి కాజా మియా, బొడ్డు రాజు, బొడ్డు బన్నీ, పొలుమారి అఖిల్, ఎలా కృష్ణ, మేకల బన్నీ, కొట్టె సిరిల్ తామాస్, చిలుక అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా రెడ్డి సంఘం సభ్యులు

**ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న సభ్యులు**



**దామెర, మార్చి 1 (ప్రజాజ్యోతి ):** మృతుని కుటుంబానికి అండగా రెడ్డి సంఘం సభ్యులు నిలిచారు. ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఊరుగొండ రెడ్డి సహకార సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లాడి రాజిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఊరుగొండ గ్రామంలో రెడ్డి సహకార సంఘం సభ్యుడు కూనాటి అనిల్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను రెడ్డి సహకార సంఘం సభ్యులు పరామర్శిం చారు. రెడ్డి సహకార సంఘం ఆధ్వర్యంలో రూ. 10000లు, రెడ్డి బాంధవులు రూ. 32500లు మొత్తం రూ.42,500ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సహకార సంఘం అధ్యక్షుడు లక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బొల్లు సమ్మిరెడ్డి, పెండ్యాల మధుకర్ రెడ్డి, మల్లాడి కృష్ణారెడ్డి, మల్లాడి మోహన్ రెడ్డి, గోగుల సత్యనారాయణరెడ్డి,కూనాటి రామకృష్ణారెడ్డి, కూనాటి సునీల్ రెడ్డి, లక్కిడి శ్రీధర్ రెడ్డి, లకిడి చెన్నారెడ్డి, గోగుల సమ్మిరెడ్డి, దామసాని ప్రవీణ్ రెడ్డి, లక్కిడి శ్రీనివాస్ రెడ్డి, మల్లాడి శ్యాంసుందర్ రెడ్డి, జక్కుల రాణీరవీందర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ భద్రకాళి ఆలయ ద్వారాలు మూసివేత

**కార్యనిర్వాహణాధికారి రామాల సునీత ప్రకటన**



**హనుమకొండ, మార్చి 01 (ప్రజా జ్యోతి )**శ్రీ భద్రకాళి దేవస్థానంలో మంగళవారం సంభవించనున్న చంద్రగ్రహణం కారణంగా ఆలయ ద్వారాలను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రామాల సునీత తెలిపారు.స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి, తేది 03-03-2026, మంగళవారం రోజున పుబ్బ నక్షత్రయుక్త కేతు గ్రస్తోదయ చంద్రగ్రహణం సంభవించనుంది. ఈ గ్రహణం భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లో దర్శనమిస్తుంది.**గ్రహణ సమయాలు ఈ విధంగా ఉన్నాయి:**స్పర్శ కాలం: మధ్యాహ్నం 03-20 గంటలకు ,మధ్య కాలం: సాయంత్రం 05-04 గంటలకు,మోక్ష కాలం: సాయంత్రం 06-45 గంటలకుఆద్యంత, పుణ్యకాలం: మధ్యాహ్నం 03-20 గంటలకుగ్రహణ వేద ప్రారంభం: ఉదయం 08-00 గంటలకుఈ నేపథ్యంలో, మార్చి 03వ తేదీ మంగళవారం ఉదయం 07-00 గంటల వరకు మాత్రమే నిత్య పూజాదిక కార్యక్రమాలునిర్వహించబడతాయి. అనంతరం ఉదయం 07-30 గంటలకు ఆలయ ద్వారాలుమూసివేయబడతాయి.గ్రహణ మోక్షానంతరం రాత్రి 06-50 గంటలకు దేవాలయం ఆపాదమస్తకం శుద్ధి చేయబడుతుంది. తదుపరి రోజు సూర్యోదయం అనంతరం సంప్రోక్షణాది కార్యక్రమాలు నిర్వహించి, నిత్యాహ్నికాలు పూర్తి చేసిన తర్వాత భక్తులకు ఆర్జిత సేవలు అందుబాటులో ఉంటాయి.ఈ విషయాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు, వేద పాఠశాల అధ్యాపకులు తాతాభట్ల నరసింహశర్మలు తెలియజేశారు.కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా దేవస్థానం అధికారులు ప్రార్థించారు.

## నిరుపేద వ్యక్తి కి రాజేశ్వర్ రెడ్డి చేయూత

**5వేల రూపాయలు ఆర్థిక సాయం**

**ధర్మసాగర్, ఫిబ్రవరి01(ప్రజాజ్యోతి )**అనారోగ్యానికి గురై దవాఖానలో చికిత్స పొందుతున్న నిరుపేద వ్యక్తికి ధర్మసాగర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి చేయూతనందించారు. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామానికి చెందిన సిద్దెంకి కృష్ణ గ్రామపంచాయతీ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరారు. కాగా వైద్య చికిత్స కు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి వెంటనే తక్షణ సాయంగా 5వేల రూపాయలు అందించారు. మెరుగైన వైద్యం అందించాలని అవసరమైతే ప్రభుత్వ సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించిన రాజేశ్వర్ రెడ్డికి కృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. బాధితుడు కృష్ణకు ముగ్గురు కుమార్తెలు ఉండగా జీపీ సిబ్బందిగా విధులు నిర్వహిస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు.



## మన పత్రికకు తీరని లోటు

**భీమదేవరపల్లి సీనియర్ రిపోర్టర్ రమణారెడ్డి మృతి సంతాపం తెలిపిన జిల్లా ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 01,(ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రజా జ్యోతి రిపోర్టర్ రమణారెడ్డి ఆదివారం మృతి చెందారు. ఆయన మృతిపై ప్రజా జ్యోతి హనుమకొండ జిల్లా ప్రతినిధి బోజ శ్రీనివాస్ రెడ్డి సహా జిల్లా విలేకరులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.రమణారెడ్డి మరణం జర్నలిస్టు వర్గాలకు తీవ్ర లోటని, మన పత్రికకు మంచి విలేకరిని కోల్పోయామని జిల్లా ప్రతినిధి పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి కలగాలని ఆకాంక్షించారు.సీనియర్ రిపోర్టర్‌గా రమణారెడ్డి ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కలం పట్టి విశేష సేవలు అందించినట్లు సహచరులు స్మరించారు. ఆయన మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటుగా మిగిలిందని తెలిపారు.

## చింతలపల్లి లో మాదిగ అమరవీరుల స్మరణ సభ

**ఎస్సీ వర్గీకరణ పోరాట అమరులకు ఘన నివాళులు**



**ఎల్కతుర్తి మార్చి 01 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొవ్వొత్తులతో శాంతియుతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అడ్డూరి అనిల్ మాదిగ హాజరై మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఏళ్ల తరబడి పోరాటం సాగించగా ఆ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని గుర్తు చేశారు. వారి త్యాగాలు ఫలించగా వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కృషితో వర్గీకరణ సాధ్యమైందని వారికి తోడుగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అమరులైన వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జి బొంకూరి కార్తీక్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల యజమాని పై దాడిని ఖండించిన ప్రైవేటు అధ్యాపకులు, ఉపాధ్యాయులు

**నర్సంపేట మార్చి 1 (ప్రజా జ్యోతి)** నర్సంపేట సిద్ధార్థ విద్యా సంస్థల డైరెక్టర్లు గోగుల ప్రభాకర్ రెడ్డి – సృజనా రెడ్డిల పై కుటుంబం సభ్యులపై భౌతిక దాడిని ఖండిస్తూ ప్రైవేట్ అధ్యాపకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది, ఇట్టి సంఘటనకు సంబంధించిన దోషులను సంబంధిత అధికారులు వెంటనే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగింది ఇంకోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేకూర్చగలరని అధ్యాపకుల అసోసియేషన్ తరపున తెలియజేస్తూ, అసోసియేషన్ బాధిత కుటుంబానికి మద్దతు ఎల్లవేళల ఉంటాయని తెలియజేయడం జరిగింది



# బాల్య మిత్రుల అమూల్య చేయూత రూ.50,000 ఆర్థిక సహాయం

**స్నేహితులను ఒక్క దాటి పైకి తెచ్చిన 'బూర బాలకృష్ణ'**



**ఆత్మకూరు, మార్చి 01 (ప్రజాజ్యోతి):** ఒక మిత్రునికి ఆపద వచ్చిన సమయంలో "మేమున్నాం" అని అండగా నిలబడటం స్నేహబంధం గొప్పతనాన్ని తెలియజేస్తుంది. అలాంటి అరుదైన ఉదాహరణగా 1996–97 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు నిలిచారు. తమ స్నేహితుడు గోవర్ధన్ స్మృతిలో, ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు మరియు భరోసా కల్పించేందుకు వారు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా మిత్రులు గోవర్ధన్ చిత్రపటానికి పూలమాల అర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. "మేమున్నాం" అనే నమ్మకాన్ని కలిగిస్తూ, వారి పిల్లల భవిష్యత్తు దృష్ట్యా రూ.50,000 విలువైన పోస్టాఫీస్ బాండ్ పత్రాలను అందజేశారు. మిత్రుల ఈ చర్య కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, ఒక ఆత్మీయ బంధానికి ప్రతీకగా నిలిచింది. స్నేహం అంటే కేవలం జ్ఞాపకాలు కాదు, అవసర సమయంలో చేయూతనివ్వడం అనే సందేశాన్ని 1996–97 బ్యాచ్ మిత్రులు తమ కార్యాచరణతో మరోసారి రుజువు చేశారు.మిత్రుల సేవాభావం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్నేహబంధం ఇలాగే చిరస్థాయిగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు. కామారం గ్రామానికి చెందిన నెల్లుట్ల గోవర్ధన్ పరమపదింపు – 1996–97 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రుల అమూల్య చేయూత అందించారు. కామారం గ్రామానికి చెందిన నెల్లుట్ల గోవర్ధన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరమపదించారు. ఆయన మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోవర్ధన్ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా రూ.50,000 విలువైన పోస్టాఫీస్ బాండ్ పత్రాలను అందజేశారు. మిత్రుల ఈ చర్య కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, స్నేహబంధం గొప్పతనానికి ప్రతీకగా నిలిచింది. అవసర సమయంలో చేయూతనివ్వడం నిజమైన స్నేహమని వారు మరోసారి నిరూపించారు. మిత్రుల సేవాభావం పట్ల గోవర్ధన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్నేహబంధం ఇలాగే చిరస్థాయిగా నిలవాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. సహాయం అందించటంలో బూర బాలకృష్ణ ఎంతో కృషి చేశాడు. స్నేహితుల అందరితో మాట్లాడి సహాయం అందించాలని ప్రోత్సహించాడు. దీంతో 50 వేలు కలెక్ట్ చేసి ఇవ్వగలిగారు. ఈ సందర్భంగా మిత్రులు, బాధిత కుటుంబ సభ్యులు బాలకృష్ణను అభినందించారు.

## కుమ్మెర గ్రామ రజక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి



**ఎల్కతుర్తి మార్చి 01 (ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల రెడ్ల దాడికి గురైన చాకలి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ప్రభుత్వంపై ఎల్కతుర్తి మండల కేంద్రంలో బహుజన నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఘటనలో 8 మందిని నిందితులుగా గుర్తించి కేవలం ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన ఐదుగురు పరారీలో ఉండి పది రోజులు గడుస్తున్న ఇప్పటివరకు వారి ఆచూకీ తెలుసుకోలేకపోతున్నారు నిందితులు అగ్రకుల రెడ్డి సామాజిక వర్గం కావడం మూలాన ఈ కేసును నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. అధికార ప్రభుత్వం ఈ కేసును తప్పు దోవ పట్టించి నిందితులను రక్షించే ప్రయత్నం చేస్తుందని నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా కుల వివక్ష మూలంగా రజక కుటుంబం పై జరిగిన దాడిలో రెండు నెలల పాప మరణించడం అత్యంత బాధాకరం పోలీస్ వ్యవస్థ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు గురి కాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులకు కఠినమైన శిక్షపడేంతవరకు బాధితుల పక్షాన బీసీ ఎస్సీ ఎస్టీ సమాజం అండగా ఉండి పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు రేణుకుంట్ల సాంబయ్య, శనిగరపు రాజ్ కుమార్, ఎర్ర ప్రకాష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు, జంపాల కుమార్, రహీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు



**ధర్మసాగర్, ఫిబ్రవరి01(ప్రజాజ్యోతి)** ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందించేలా కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై గ్రామంలో కలియ తిరిగి పంచాయతీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ పై చర్చించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముప్పారం గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక సమీక్ష సందర్భంగా గ్రామానికి 50 ఇండ్లు మంజూరుకు సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంపిక చేస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలో ముప్పారం గ్రామాన్ని ఒక మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రోత్సహిస్తున్నారన్న నేపథ్యంలో ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం అర్హులైన పేదలకే అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలో ఉన్న ఎస్సీ, బీసీ వర్గాలకు న్యాయం దక్కేలా కృషి చేస్తామన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వార్డుల వారిగా ప్రణాళికలు సిద్ధం చేసి తాగునీటి తాగు నీటి ఎద్దడి నివారణకు ప్రయత్నిస్తున్నమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్ తో పాటు విలేజ్ క్యాబినెట్లోని శాఖల బాధ్యులు, మాజీ ఎంపిటిసి పెద్ద శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**దామెర, మార్చి 01 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం కోగిల్వాయి గ్రామంలోని శ్రీ చంద్రగిరి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనవి. ఆదివారం రాత్రి గ్రామంలోని చెన్నకేశవ ఆలయం నుండి స్వామివారు గుట్టపైకి వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో భాజ భజంత్రీల మధ్య గుట్టపైకి చేరుకున్నారు. ఈనెల 4వ తేదిన శ్రీదేవి, భూదేవీ సమేత చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వెంకట జోగచార్యులు తెలిపారు .ప్రతిరోజు అభిషేకాలు, పూజలు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 16న స్వామి వారు మంగళ వాయిద్యాలతో మేక పోతుల బండ్లు మీద గుట్ట మీ ద నుంచి గ్రామంలోని ప్రధాన దేవాలయంలోకి ప్రవేశిస్తారు. 17న గ్రామంలోని దేవాలయంలో స్వామి వారి నాగవెల్లి క్రతువు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిన్నోజు సుబ్రహ్మణ్య చారి ఆధ్వర్యంలో రోడ్డునిర్మాణం చేశారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో జాతర కు సంబంధించి సకల సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు జాత ర చైర్మన్ రమాకాంత్,వైస్ చైర్మన్ పరుషబోయిన జయశంకర్ పున్నం వేణు, డైరెక్టర్ లు తెలిపారు. ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ రమాకాంత్ కోరారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ గా కర్ల అరుణ ప్రమాణస్వీకారం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజా జ్యోతి**






ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కర్ల అరుణ ని ఆత్మ కమిటీ చైర్మన్ గా 22 మంది సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు చేయగా ఆదివారం వారి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేపించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వ్యవసాయ శాఖకి సంబంధించిన ఆత్మ కమిటీ నూతన పాలకవర్గానికి మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు నూతనంగా ఎన్నికయిన కమిటీ సభ్యులు రైతుల సమస్యల పట్ల సమిష్టిగా నిర్ణయాలు తీసుకుని రైతులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి జిల్లా నాయకులు సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు చైర్మన్లు డైరెక్టర్లు అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి: మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం పట్టణ కేంద్రంలో సుమారు కోటి రూపాయలతో ఆధునిక కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టగా ఆదివారం రాష్ట్ర మంత్రి సీతక్క కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంత్రి సీతక్క వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృతజ్ఞత సభకు తరలివెల్లిన ఉద్యమకారులు

**హామీలు అమలు చేస్తామన్న ప్రకటన పట్ల కృతజ్ఞతలు**

**అమరవీరుల స్తూపం వద్ద నివాళులు**



**మల్హార్, మార్చి 01 ప్రజాజ్యోతి** తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు ఇస్తామని ఆరు గ్యారంటీల్లో పొందుపరచి వాటి అమలుకు ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ప్రకటన చేయడం పట్ల (టియూఎఫ్) తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫేస్టో కమిటీ చైర్మన్ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు కృతజ్ఞతగా కరీంనగర్ ఫిలీం భవన్ లో ఆదివారం నిర్వహించిన కృతజ్ఞత సభకు మండల ఉద్యమ కారులు తరలి వెళ్తు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ వేసి ఉద్యమంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరారు. హామీ ఇచ్చి అమలుకు సిద్ధ పడుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రకటన చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,వివేక్ వెంకటస్వామి, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మ హేష్ కుమార్ గౌడ్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మల్హార్ రావు మండల అధ్యక్షులు బూడిద సతీష్, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, ఆకుల సదానందం, దేవి భూమయ్య, కోండ్ర సారయ్య, జునగరి పద్మ. యాదండ్ల చిన్న గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి కొత్త పెల్లి రవి**



**రాయపర్తి మార్చి 01 ప్రజా జ్యోతి** భారత స్వాతంత్ర పోరాట వీరుడు షహీద్ భగత్ సింగ్ ఆశయాలను సాధించటానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి స్థాపన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవి హాజరై ప్రసంగిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలపై అపారమైన ప్రేమతో తన నిండు ప్రాణాలను అర్పించిన గొప్ప దేశభక్తుడని అన్నారు.దేశ సంపదను ఈ దేశ ప్రజలకు పంచకుండా సామ్రాజ్య వాళ్లకు జాతి కంపెనీలు దోచుకోవటాన్ని భగత్ సింగ్ స్ఫూర్తితో ఎదుర్కోవాలని అన్నారు. నేటి విద్యార్థి,యువత దేశభక్తి సామాజిక బాధ్యతలను పెంపొందించాటానికి ప్రజాస్వామిక వాదులు అందరూ తమ వంతు కృషి సాగించాలని అన్నారు. దోపిడీ,అణచివేత,పీడనకు వ్యతిరేకంగా భగత్ సింగ్ లాంటి దేశభక్తులు సాగించిన కృషిని కొనసాగించాలని అన్నారు.. నేడు దేశంలో జరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక వివక్షతలను రూపుమాపే యువతరం ముందుకు రావాలని అన్నారు.

**భగత్ సింగ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఏర్పాటు...** అధ్యక్షుడిగా చిర్ర సూరి ఉపాధ్యక్షులుగా భూక్య దర్గయ్య, గప్పపేట దేవేందర్,నిమ్మగడ్డ సత్యం, ప్రధాన కార్యదర్శి గా గుగులోతు శ్రీనివాస్ సహాయ కార్యదర్శులుగా వి నరసింహారావు, మైదంపా ణి సంకినేని దశరథం, కోశాధికారిగా దేరావత్ వీరన్న ,కార్యవర్గ సభ్యులుగా అ ర్షం అశోక్,బోయినపల్లి అజయ్, జిల్లా రాజు,టి వెంకన్న, పీ కావ్య, బి అనూష, అ ల్వాల నరేష్,సింగినేని సతీష్,ఎస్ యాకయ్య, బోళ్ల రమేష్ ఎన్నికైనారు.గౌరవ సలహాదారులుగా కొత్తపల్లి రవి,ముంజంపల్లి వీరన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవము

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి అయిత రాజ్ మాదిగ**



**రాయపర్తి మార్చి 01 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో ఆదివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మరియు ఎం. ఎస్. పి జిల్లా కార్యదర్శి ఐతరాజ్ మాదిగ అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మూడు దశాబ్దాల ఉద్యమంలో జాతి కోసం ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరు లను ఘనంగా స్మరించుకోవడం జరిగింది. అలాగే రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ చందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ఎందరో మాదిగ మాది మేధావులు ప్రాణాలు అర్పించడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ, వేల్పుల కుమార్, గారే వెంకటేష్ ,వేల్పుల యాకయ్య, కార్తీక్ ,వరుణ్ ,సందీప్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారూ.

# నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ

**చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి సీతక్క**

**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ఎర్రోళ్ల సుజాత శ్రీనివాస్ కుమార్తె అలేఖ్య కి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా నాయకులు చిటమట రఘు,, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, నాయకులు గంపల శివకుమార్ సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మురికి వాడలు లేని నర్సంపేట మా లక్ష్యం


**పద్మశాలి సంఘం అభినందన సభలో పాల్గొన్న చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్**

**నర్సంపేట మార్చి1 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో మురికి వాడలు లేకుండా చేయడమే తమ పాలకవర్గం లక్ష్యమని నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అన్నారు. ఆదివారం నాడు పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో పట్టణ సంఘం ఆద్వర్యంలో జరిగిన అభినందన సభలో పాల్గొన్న చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్.మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో 30 వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూడడానికి అన్ని వార్డులు పర్యటిస్తున్నట్లు తెలిపారు, శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో త్రాగు నీటి సమస్య పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి మొదటీ పాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు, అదే విధంగా పద్మశాలి బిడ్డగా పుట్టి నర్సంపేట చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని, నర్సంపేట పద్మశాలి కుల బాంధవుల ఇంత పెద్ద ఎత్తున అభినందన సభ ఏర్పాటు చేసిన కుల బాంధవులందరికీ రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి



సంగం అధ్యక్షులు రుద్ర ఓంప్రకాశ్, గౌరవ అధ్యక్షులు బాల్నే సర్వేశం, ప్రధాన కార్యదర్శి కూచన శ్రీనివాస రావు, కోశాధికారి శ్రీరాముల శంకరయ్య, స్థానిక కౌన్సిలర్ ములుకల వినోద–సాంబయ్య, 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, మహిళా సంఘం అధ్యర్జురాలు వెలుదండి స్వరూప, గోక రామస్వామి, కోదాలు వీరాస్వామి,గడ్డం రాజేందర్, పుట్టపాక రామస్వామి, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గాజుల రాము,తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతలను దర్శించుకున్న చత్తీస్గడ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు



**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజా జ్యోతి** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారాలమ్మలను ఆదివారం ఛత్తీస్గడ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జ వెంకటేశ్వర్,రాజ్యలక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా మేడారం వనదేవతలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆదివాసీ పూజారుల సంప్రదాయంగా డోలు వాయిద్యాలతో గద్దెల వద్దకు ఘనంగా స్వాగతం పలికారు. అ నంతరం తల్లులకు పసుపు కుంకుమ బెల్లం కొబ్బరికాయలు చీరె సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారి సిద్దబోయిన సురేందర్ శాలువాలతో సన్మానించి లడ్డు ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు సిద్ధబోయిన సురేందర్, బిజెపి తాడ్వాయి మండల నాయకులు ఆలం శ్రీను పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం కామారం గ్రామానికి చెందిన రేగ సంధ్యారాణి వీరన్న కుమారుడు గౌతమ్ క్రిష్ణ మాధురి వివాహ రిసెప్షన్లో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన ఈసం గంగ దూలయ్య మనవరాలు శ్రీనిత్య నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి మంత్రి సీతక్క గారు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య సునీల్,మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్,మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ములుగు జిల్లా నాయకులు సీనియర్ నాయకులు చైర్మన్లు, డైరెక్టర్లు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరులో మరణించిన అమరవీరులకు నివాళులు



**నర్సంపేట మార్చి1 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణ కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ పోరులో ఆశువులు బాసిన మాదిగ అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు కొలకనూరి నిరంజన్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగలు పాల్గొని మాట్లాడడం జరిగింది.గత 30 సంవత్సరాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీలను ఏ బి సి డి లు గా వర్గీకరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అనేకమైన ఉద్యమా పోరాటలు చేస్తున్నక్రమంలో 12 మంది మాదిగలు తమ ప్రాణాన్ని త్యాగం చేయడం జరిగింది.మా ప్రాణం కన్నా మా జాతి అభివృద్ధి మాకు ముఖ్యమంటూ పోరాటంలోతమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేశారు వారి ప్రాణత్యాగమే మాదిగ జాతి మొత్తం వర్గీకరణ ఫలాలు ఉద్యోగ ,విద్య సంక్షేమ రంగాలలో అందుకుంటున్నారు వారిని ప్రతి సంవత్సరం మార్చి ఒకటో తారీఖున వారి త్యాగాలను స్మరించుకుంటూ రాబోయే తరాలకు మాదిగ మృతవీరుల ఆశలను స్మరించు కోవలసిన బాధ్యత మన జాతి యావత్తు మీద ఉంది అని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల నాయకులు మునిగే యాకోబు మాదిగ , వేల్పుగొండ రాజు మాదిగ మాదాసి బాబు మాదిగ గుండేటి విరేష్ మాదిగ అబ్బా దాసి మదార్ మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబదాసి దిలీప్ మాదిగ అబ్బదాసి వెంకన్న కొంగర ప్రణయ్ దామెర ప్రభు కిరణ్ రాజశేఖర్.తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం

**టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**





**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజా జ్యోతి**

మల్లూరు దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి నరసింహస్వామి దేవాలయానికి చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, డోలు వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపి బలరాం నాయక్,పినపాక, భద్రాచలం,శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు లతో కలిసి దర్శించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మంత్రులకు, శాసన సభ సభ్యులకు ఆలయ విశిష్టతను కులకషంగా వివరించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా తో మాట్లాడుతూ మల్లూరు గుట్టలో స్వయంభుగా వెలసిన హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మల్లూరు లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి విశిష్టప్రాముఖ్యత కలిగి ఉందని దశాబ్దాల కాలం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి వారి దర్శనం కోసం రావటం జరుగుతుందని భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తారనే పూర్తి విశ్వాసంతో భక్తులు వస్తుంటారని అన్నారు.ములుగు ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రాలు నెలవై ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి , ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా మేడారం జాతరను అద్భుతంగా 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా అభివృద్ధి చేసుకొని, మహా జాతరను గత నెల చివరిలో విజయవంతం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లోని దేవాలయాలను బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటికి సంబంధించిన పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు.స్థానిక మంత్రి సీతక్క కోరిక మేరకు దేవాలయాన్ని అద్భుతంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని, అన్ని మతాల భక్తుల మనోభావాలను, అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఓ మహేష్, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ సురేశ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ స్కూల్ ఫేర్వెల్ డే లో పాల్గొన్న, మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**నర్సంపేట మార్చి 1 (ప్రజా జ్యోతి)** నర్సంపేటలోని ప్రముఖ విద్యాసంస్థ అయిన విజ్ డమ్ హై స్కూల్ చైర్మన్లు జాంగిర్, జావిద్ ల ఆధ్వర్యంలో ఆదివారం నాడు పదవ తరగతి (10th క్లాస్) విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్,వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా.అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా పాఠశాలకు నర్సంపేట పట్టణానికి తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చే విధంగా తయారు కావాలని, మంచి బావి భారత పౌరులుగా మారాలని ఆకాంక్షించారు, వైస్ చైర్మన్ గంధం నరేందర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మంచి చదువులు అభ్యాసించి ఉత్తమ ఫలితాలు పొందాలని అన్నారు.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లను స్కూల్ యజమాన్యం శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, మాదాసి రవి,బీరం భరత్ రెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, ములుకల వినోద–సాంబయ్య, వేముల సంధ్య–సాంబయ్యగౌడ్, భాణాల ప్రసన్న–శ్రీనివాస్ వేల్పుల శ్రీలత, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏం పల్లి జాషువా మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రాణాల అర్పించిన మాదిగ అమరవీరులకు వారి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు పద్మశ్రీ మందకృష్ణమాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో వెనుకంజ వేయకుండా అనేక సమస్యలపై పోరాడుతూ జాతిని సమాజంలో ఏ వర్గానికి అన్యాయం జరిగిన నేను సైతం అంటూ ముందుండి సమస్యలు పరిష్కారానికై ముందుకు కొనసాగుతున్న మందకృష్ణ మాదిగ కి జాతి తరపున మాట్లాడిన వ్యక్తులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు జాతీయ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగాలు ఏ రోజు కూడా వృధా కానివమని మాదిగ జాతి బ్రతికున్నంత వరకు మీరు చేసిన అమరత్వం ఎప్పటికి నిలిచిపోతుందని వారు తెలియజేశారు సమాజంలో మీరు చూపిన స్ఫూర్తితో మీ ఆశయ సాధనలో కొనసాగుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గీకురు భాగ్యమ్మ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఏం పల్లి శంకర్ మాదిగ. మాదిగ జాగృతి సంఘం జిల్లా నాయకులు వాసం పల్లి సాంబశివరావు. ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు వావిలాల పోషయ్య మాదిగ వావిలాల చిన్న ఎల్లయ్య మాదిగ మాజీ చర్పంచ్ మామిడి లాలయ్య మాదిగ జిల్లా నాయకులు ఎంపల్లి అబ్బాస్ ఎల్లయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దేపాక సతీష్ మాదిగ విడుదల సతీష్ మాదిగ వావిలాల రాంబాబుమాదిగ ఎంపల్లి రాజు మాదిగ వార్డ్ మెంబర్ మండల సీనియర్ నాయకులు మామిడి రాంబాబు మాదిగ ఎల్ పి సత్యం మాదిగ దేపాక శ్రీరాములు మాదిగ వావిలాల రామ్ నర్సయ్య మాదిగ చెన్నం సంతోష్ మాదిగ వాసంపల్లి సాంబయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట మార్చి 1, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, దమ్మన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాజిడి అశోక్ రెడ్డి తండ్రి ఐన రాజిడి ఇంద్రసేవరెడ్డి శనివారం అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు.అనంతరం వర్ధన్నపేట టౌన్ 1వ వార్డు కి చెందిన నాగెల్లి సురేష్ అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.తదనంతరం 10వ వార్డు కి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.9వ వార్డుకి చెందిన ప్రజా కలం పత్రిక విలేకరి పసునూరి మురళి కుమారునికి ఇటీవల అపెండెక్స్ ఆపరేషన్ కాగా వారి ఇంటికి వెళ్లి అతని పరామర్శించారు.చెన్నారం గ్రామ మాజీ సర్పంచ్ బర్ల బాబు అనారోగ్యంతో బాధ పడుతున్న సందర్భంగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన ను పరామర్శించారు.వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాళం సుధాకర్ తాడిచెట్టు పై నుంచి క్రింద పడి కాలు విరగగా వారి నివాసానికి వెళ్లి ఆయన పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి – రాజేందర్, ఐనవోలు ఆలయ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న, ఈగ దామోదర్, సుధీర్ గౌడ్, సర్పంచులు దుబ్బ అంజయ్య, చిటూరు రాజు, రాజేష్ కన్నా, కుల్ల పావని – యకాంతం వార్డు సభ్యులు సుభాస్, కౌన్సిలర్స్ బెజ్జం పాపరావు, నునావత్ కమిలి – కీమా నాయక్, తిరుపెల్లి వాణి – కు మారస్వామి, రజిత రెడ్డి, తీగల రాకేష్, లింగారాజు, కొండేటి సాంబయ్య, బాబు లాల్, అక్బర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు వాలీబాల్ నెట్, బాల్స్ అందజేత



**కాళేశ్వరం మర్చి 1:(ప్రజా జ్యోతి )**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలం లోని కాళేశ్వరం గ్రామం లో ఆదివారం ఎస్.టి కాలనీలో యువతకు క్రీడా ప్రోత్సాహ కల్పిస్తూ 9వ వార్డు సభ్యులు సయ్యద్ ఇమ్రాన్ వాలీబాల్ నెట్ మరియు బాల్స్‌ను అందజేశారు. యువత క్రీడల పట్ల మరింత ఆసక్తి చూపాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన సూచించారు.గ్రామంలో క్రీడా సదుపాయాలు మెరుగుపర్చడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. యువత సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.యువకులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, క్రీడల్లో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంతకీ చెన్నారావుపేట సర్పంచ్ పార్టీ మారినట్టా.? మారనట్టా.?

**చెన్నారావుపేట సర్పంచ్ పార్టీ మార్పుపై వీడని ఉత్కంఠ!**



**చెన్నారావుపేట మార్చి 01 (ప్రజా జ్యోతి)**చెన్నారావుపేట మండల కేంద్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గత కొంతకాలంగా బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా పనిచేసిన కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఆదివారం నర్సంపేట కాంగ్రెస్ క్యాంప్ ఆఫీస్ దగ్గర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఆయనను సస్పెండ్ చేయగా, తాజాగా ఆయన తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.అయితే, ఈ చేరికల వేళ అందరి దృష్టి చెన్నారావుపేట సర్పంచ్ కంది శ్వేత రెడ్డిపైనే నెలకొంది. తన భర్త కృష్ణ చైతన్య రెడ్డి కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, సర్పంచ్ శ్వేత రెడ్డి మాత్రం ఆ కార్యక్రమంలో ఎక్కడా కనిపించలేదు.భర్తతో పాటు ఆమె కూడా కాంగ్రెస్‌లోకి వెళ్తారా?లేదా ప్రస్తుతానికి బీఆర్ఎస్‌లోనే కొనసాగుతారా? అనేది ఇప్పుడు మండల ప్రజల్లో అంతుచిక్కని ప్రశ్నగా మారింది. భర్త ఒక పార్టీలో, భార్య (సర్పంచ్) మరో పార్టీలో ఉండటం సాధ్యమేనా? లేక రాబోయే రోజుల్లో ఆమె కూడా అధికార పార్టీ తీర్థం పుచ్చుకుంటారా? అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## అనిల్ కుమార్ మృతదేహానికి నివాళులర్పించిన పోరెడ్డి మల్లారెడ్డి



**లింగాల గణపురం మార్చ్ 1( ప్రజా జ్యోతి):** – మండలంలోని గుమ్మడవెల్లి గ్రామనికి చెందిన వేల్పుల అనిల్ కుమార్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆముదల సుమలత రమేష్ , ఉప సర్పంచ్ కూకట్ల శ్రీను , లింగాల గణపురం మాజీ జెడ్పీ పి టి సి గోసంగి కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఐలయ్య గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూకట్ల మల్లేష్,బైరపాక యాదగిరి, వెంకట్ రెడ్డి, బైరపాక సతీష్, యూత్ ఉపాధ్యక్షులు బైరపాక జగన్ తదితరులు

## రిటైర్డ్ హెచ్ఎం బైరీ సరళకు ఘన సన్మానం



**చెన్నారావుపేట మార్చి 01(ప్రజా జ్యోతి )**మండల పరిధిలోని జల్లి జడ్పి హెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బైరి సరళ పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ జక్కా అశోక్ ఆమెకు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా జక్క అశోక్ మాట్లాడుతూ... విద్యా రంగంలో సరళ అందించిన సేవలు వెలకట్టలేనివని, పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం సరళ మాట్లాడుతూ.. తన పదవీ కాలంలో సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, వార్డు సభ్యులు అంబాల బిక్షపతి, నూనె భాస్కర్, చాగంటి రాజు, కుర్ర మోహన్, అంబాల ప్రవీణ్, అశోక్, రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 01 (ప్రజాజ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన అమరులకు ఎమ్మార్పీఎస్ మరియు కాంగ్రెస్ బిజెపి కుల సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగిందనీ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈరోజు మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంలో భాగంగా అమరులైన వారికి ఘన నివాళులు అర్పించడం జరిగిందని వారి త్యాగం వల్లనే వర్గీకరణ ఫలితాలు పొందుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ ఎస్సి సామాజిక వర్గంలో ఎన్నో పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ పోరాటంతో పాటు అమరుల త్యాగాలు సైతం వెలకట్టలేనీవని పేర్కొన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ మండల నాయకులు కన్నబోయిన ఐలయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం బలమైన ఉద్యమం అని అమరుల త్యాగాలు మరువలేనివని వారి త్యాగ ఫలితమే ఈరోజు వర్గీకరణ ఫలితాలు మాదిగలు ఉపకులాలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వాడు సభ్యులు గడ్డం స్వామి, దళిత సంఘ సీనియర్ నాయకులు నల్లబూగ ధర్మయ్య, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరీ వెంకటయ్య,టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం, లింగాల కోటయ్య, ఆయిల్ల సమ్మయ్య,బెల్లంపల్లి జాషువా,ఆర్ఎంపి వైద్యులు హబీబ్ ఖాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి యువ శక్తి యూత్ ఆర్థిక సహాయం



**రాయపర్తి మార్చి 01 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లరాయపర్తి,మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన గారే సోమ నర్సమ్మ ఇటివల అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబాన్ని యువ శక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 8,300 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అద్యక్షుడు గారే వెంకట స్వామి, గారే సందీప్,మాచర్ల పరమేశ్, గారే కుమార్, గారే శ్రీనివాస్,మాజి సర్పంచ్ గారే నర్సయ్య, గారే మహేందర్, గారే సంపత్,గారే కృష్ణ, గారే దయాకర్, గారే కృష్ణ, గారే రాకేష్,గారే రవీందర్, గారే సమ్మయ్య, గేట్ ఐలోని,గారే ఎల్లయ్య,గారే వినయ్,గారే సదిరపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## "శ్రీ కొత్త కొమురవెల్లి దేవాలయం"..నికి పట్టు వస్త్రాలు మకరతోరణం అందజేత...!

**స్వామీ వారికి పట్టు వస్త్రాలు మకరతోరణం ఇచ్చిన దాతలను అభినందించిన శ్రీ కొడకండ్ల శ్రీకాంత్ ఆచార్యులు**





**సంగెం,మార్చి01(ప్రజాజ్యోతి):**మండలంలోని ఆశాలపల్లి గ్రామంలోని శ్రీ కొత్త కొమురెల్లి పర్వతాల మల్లికార్జునస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారికి వెంకటాపురం గ్రామ యాదవ సంఘం బొట్టుదారుడు న్యాల అశోక్ యాదవ్ పట్టు వస్త్రాలు సమర్పించగా,గాడిపల్లి గ్రామానికి చెంధిన ఈదిగాని నవీన్ కుమార్ యాదవ్,రవళి దంపతులు,నూతన మకర తోరణం అందించారు.వీరికి ఆలయ చైర్మన్ సమ్మయ్య,ఆశాలపల్లి మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్,రామచంద్రపురం మాజీ సర్పంచ్ జక్క మల్లయ్య,కొడకొండ్ల శ్రీనివాస చార్యులు,శ్రీకాంత్ చార్యులు,శాలువతో సన్మానించి అభినందించారు.

# గన్ రెడ్డి తిరుపతిరెడ్డి స్మారకార్థం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ పోటీలు






**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 01** గన్ రెడ్డి తిరుపతిరెడ్డి స్మారకార్థం వారి కుమారులు భూపాలపల్లి జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ రేగొండ రామాలయం ఆవరణలోనిర్వహించడం జరిగింది. ఈ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో సీనియర్ క్రీడాకారులు 10 టీములుగా క్రీడల్లో పాల్గొనడం జరగగా ఈ టోర్నమెంట్ లో గణపురం మొదటి స్థానం,రేగొండ రెండవ స్థానం , మూడవ స్థానం లో వెలిశాల రామకృష్ణాపురం టీములుగెలుపొందడం జరిగింది గెలుపొందిన టీములకు షీల్డ్ లను బహుమతులుగా అందజేశారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో పాల్గొన్న క్రీడాకారులకు రేగొండ వార్డు సభ్యులు భోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడాకారులు తెలిపారు. ఈ సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించినందుకు నిర్వాహకులకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొరం పనులు ప్రారంభించిన సర్పంచ్



**ఖానాపురం /మార్చి 1 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం మంగళ వారి పేటలో ఆదివారం మొరం పనులను సర్పంచ్ గొంది సుజాత నాగేశ్వరరావు ప్రారంభించారు. పంచాయతీ పరిధిలోని 4వ వార్డ్, సోమలక్ష్మి ఇంటి వద్ద నుంచి బద్రు తండ క్రాస్ వరకు మొరం పనులను చేపట్టారు. తమ వార్డు పరిధిలో అభివృద్ధి పనులను మొదటి ప్రాధాన్యతలో చేపట్టినందుకు స్థానికులు సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూషబోయిన రాజు, వార్డ్ మెంబర్స్ గొంది నరసయ్య, తాళ్లపల్లి కవిత కమలాకర్, చెన్నబోయిన భాగ్య వీరన్న, లావుడ్య నిర్మల అశోక్, మక్కా పెద్ద వెంకన్న, పీర్ నాయక్ రామ్మూర్తి, నాగినబోయిన రమేష్, బొల్లు మురళి, అబోతు కుమార్, బిక్షపతి, అయిలయ్య, రమేష్, గంగమ్మ, మమత, కవిత, ఐలమ్మ, ఆగమ్మ, సుమలత, తదితరులున్నారు.

## ఫైనాన్స్ వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**సంగెం,మార్చి01(ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన దాసరి కట్టయ్య 42 వృత్తి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు.మృతునికి భార్య లలిత, కుమారుడు(17) రాజేష్ ఉన్నారు.మృతుడు కట్టయ్య ప్రైవేటు హౌసింగ్ ఫైనాన్స్ లో ఇంటి మీద అప్పు తీసుకున్నాడు.పలు కారణాలతో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేకపోయాడు.తీసుకున్న అప్పు ఎట్టి పరిస్థితుల్లో చెల్లించాలంటూ ఫైనాన్స్ సంస్థ ఫోన్ లో వేధింపులకు గురి చేయడంతో సదరు వ్యక్తి అప్పు తీర్చలేక తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి నురుగులు రావడంతో ఇది గమనించిన భార్య లలిత వెంటనే 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.మృతిని భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

## ఉగాది మెగా పురస్కార్ అవార్డు అందుకున్న నిశాంత్ శర్మ



**నర్సంపేట మార్చ్ 01(ప్రజా జ్యోతి)** నర్సంపేట శ్రీ మాతంగి రాజ్యశ్యామల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెన్నంపెల్లి నిశాంత్ శర్మ అవధాని నీ అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డుతో సత్కరించిన మెగా ఫౌండేషన్. హైదరాబాదులోని బిర్ల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా ఈవెంట్స్ ఫౌండేషన్ కం మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డ్స హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో ఉగాది మెగా పురస్కారం అందుకున్న నర్సంపేట శ్రీ మాతంగి రాజ్యశ్యామల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెన్నంపెల్లి నిశాంత్ శర్మ ని మాజీ మంత్రి సినీ ప్రముఖులు డాక్టర్ బాబు మోహన్ అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెగా ఫౌండేషన్ చైర్మన్ శిరీష రెడ్డి ఇతర ప్రముఖులు తదితరు పాల్గొన్నారు.

## సర్పంచ్ పర్యవేక్షణలో విద్యుత్ లైన్ల ఏర్పాటు



**ఖానాపురం /మార్చి 1 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మేజర్ గ్రామపంచాయ పరిధిలో గిరిజన, ఆదివాసి (ఎస్టీ) ఆవాస గృహాలకు "జూగా ప్రోగ్రాం" ద్వారా నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటును సర్పంచ్ దాసరి రమేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ గృహాల్లో భవిష్యత్తులో సైతం విద్యుత్ సమస్యలు పునరావృత్తం కాకుండా "జుగా ప్రోగ్రాం" కింద శాశ్వతంగా ఉండేవిధంగా విద్యుత్ సరఫరా పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండి అజహార్, భూక్య స్రవంతి-నవీన్, ఈలపొంగు కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళ లో పరకాల సివిల్ జడ్జి సాయి శరత్ దంపతుల పూజలు





**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 01** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో హనుమకొండ జిల్లా పరకాల జూనియర్ సివిల్ జడ్జ్ గాండ్ల శాంభవి, సాయి శరత్ దంపతులు ఆదివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ విశిష్టతను జడ్జ్ దంపతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించి గోమాతలకు పండ్లను, దాన బస్తాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## కోటగుళ్ళ లో భూపాలపల్లి ఎస్ఐ దంపతుల పూజలు





**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 01** గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో భూపాలపల్లి ఎస్ ఐ మచ్చ సాంబమూర్తి సుచరిత దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు ఎస్ఐ దంపతులను కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

## స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రజితరెడ్డి





**టేకుమట్ల మార్చి 01 ప్రజాజ్యోతి** గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే టేకుమట్ల మండలంలోని శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్లో శ్రీ లక్ష్మీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రజితరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలుని ర్లక్ష్యం,అజాగ్రత్తగా వ్యవహరిస్తారని వారికి అవగాహన కల్పించేందుకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమే తెలిపారు.ఈ శిబిరంలో ప్రజలకు, వృద్ధులకు పిల్లలకు, వైద్య,కంటి, రక్త పరీక్షలు,నిర్వహించి మందులను పంపిణీ చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ గునిగంటి రజనీ మహేందర్, ఉప సర్పంచ్ కౌడగాని నవీన్,శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మియాపురం హరీష్ కుమార్,వైద్య బృందానికి శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వైద్య బృందం శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి,ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవి ముక్కు గొంతు నిపుణులు వినిల్ రెడ్డి, లింగయ్య,ఎముకల శస్త్ర చికిత్స నిపుణులు రాజేష్ కూరపాటి, దంత వైద్య నిపుణులు మనోరంజన్ రెడ్డి సృజనారెడ్డి,పిల్లల నిపుణులు మధుసూదన్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ కుమార్ నాయక్ శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మియాపురం హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నేతల చేరిక



**చెన్నారావుపేట మార్చి 1 (ప్రజా జ్యోతి )**చెన్నారావుపేట మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మండల కేంద్రానికి చెందిన కంది కృష్ణ చైతన్య రెడ్డి తన అనుచరులతో కలిసి రాగా, వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, జన్నుతుల మహేందర్ రెడ్డి, అడుప అశోక్ మరియు మరికొందరు కాంగ్రెస్లో చేరారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై ప్రజలు, నాయకులు పార్టీలోకి వస్తున్నారని తెలిపారు.పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి కార్యకర్తను అండగా ఉండి కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, యూత్ ప్రెసిడెంట్ బండి హరీష్, మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి,రాధారపు ప్రతాప్ రెడ్డి, కుండె కుమారస్వామి, బొంత శ్రీనివాస్, వనపర్తి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాలలో ఘనంగా ముగిసిన విద్యుథాన్ - 2కె26




**వరంగల్ సిటీ, మార్చి01(ప్రజాజ్యోతి):**నగరంలోని బొల్లికుంట వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుథాన్–2కె26 కార్యక్రమం ఆదివారం ఘన విజయంతో ముగిసింది. ఫిబ్రవరి 23 నుండి 27 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ జాతీయ స్థాయి సాంకేతిక మరియు సాంస్కృతిక ఉత్సవం విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచింది. ఉత్సవ విజయాన్ని పురస్కరించుకుని ఆరో రోజు ఫిబ్రవరి 28 తేదీన విద్యార్థులకు ఐనవోలు 132/33 కె.వి సబ్‌స్టేషన్‌కు పరిశ్రమ సందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలు మరియు ఉత్సాహభరిత భాగస్వామ్యం ప్రతిఫలించింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 250కి పైగా నమోదులు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణలో విద్యార్థి కోఆర్డినేటర్లుగా జి. విష్ణువర్ధన్, ఎం. శశిధర్, కె. మానస, బి. సాత్విక తదితరులు కీలక పాత్ర పోషించారు. ప్రారంభోత్సవం అనంతరం మొదటి రోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) పై వర్క్‌షాప్ నిర్వహించబడింది. ట్రైనింగ్ నిపుణుడు నవాజ్ సయీద్ విద్యార్థులకు ఏఐ – ఎంఎల్ మౌలిక సూత్రాలు, పరిశ్రమ అవసరాలు, రియల్ టైమ్ అప్లికేషన్లు మరియు భవిష్యత్ అవకాశాలపై అవగాహన కల్పించారు. రెండవ రోజు విద్యార్థులకు హ్యాండ్స్–ఆన్ వర్క్‌షాప్ నిర్వహించి మోడల్ డెవలప్‌మెంట్ మరియు డేటా అనాలసిస్‌పై ప్రాయోగిక శిక్షణ అందించారు. మూడవ రోజు హ్యాకథాన్, ఐడియాథాన్ మరియు ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించి విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలు మరియు సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించారు. నాలుగవ రోజు టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్, పేపర్ ప్రెజెంటేషన్ మరియు సర్క్యూట్ డీబగ్గింగ్ ఛాలెంజ్ వంటి పోటీలు నిర్వహించి పాల్గొన్న విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను పరీక్షించారు. ఐదవ రోజు క్రీడా పోటీలతో ప్రారంభమై విద్యార్థుల ఉత్సాహం, క్రీడాస్ఫూర్తి ఆకట్టుకుంది. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక మరియు కో–కరిక్యులర్ కార్యక్రమాలు వేడుకకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి. నృత్యాలు, సంగీత ప్రదర్శనలు మరియు వినోదాత్మక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ముగింపు సభకు కళాశాల ప్రిన్సిపల్ డా. కె. ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ డా. కె. తిరుపతి రావు, అకాడమిక్ డీన్ డా. పి. శ్రీనివాసులు మరియు ఈఈఈ విభాగాధిపతి పి. పూర్ణచందర్ రావు హాజరయ్యారు. కళాశాల డైరెక్టర్ డా. సి. హెచ్. వాణిదేవి, సి. హెచ్. విశ్వంభర రెడ్డి మరియు రోహిత రెడ్డి హాజరుకావడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్య అతిథులు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ విజేతలకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత మరియు సాంకేతిక నైపుణ్యాలను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విభాగ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ బి. నాగరాజు కార్యక్రమ నిర్వహణకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన విద్యుత్‌థాన్–2కె26 విజయవంతంగా పూర్తికావడం విభాగ అధ్యాపకులు, విద్యార్థులు మరియు యాజమాన్యం సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## కాకతీయుల కట్టడాల విధ్వంసంపై కేంద్రానికి ఫిర్యాదు

### మొగిలిచెర్ల సుదర్శన్




**వరంగల్ సిటీ, మార్చి 01(ప్రజాజ్యోతి):**కన్స్యూమర్ కౌన్సిల్స్ ఫెడరేషన్ దక్షిణాది రాష్ట్రాల సమన్వయ సమితి ప్రతినిధుల బృందం ఈ నెల 13, 16 తేదీలలో కేంద్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మరియు పర్యాటక ,సాంస్కృతిక వ్యవహారాల శాఖల మంత్రులను కలువనున్నదని సమితి ఇన్చార్జ్ చైర్మన్ మరియు సెక్రటరీ జెనరల్ మొగిలిచెర్ల సుదర్శన్ తెలిపారు. ఆదివారం శివనగర్లోని సమితి కార్యాలయంలో చిలువేరు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దిద్ది లక్ష్మీనారాయణ, కార్తీక్, శ్రవణ్, వాసుకి, నరసింహం, సూర్యం మరియు సమితి జిల్లాల బాధ్యులు పాల్గొన్న ఈ సమావేశం కేంద్ర మంత్రులకు అధికారులకు అందించాల్సిన వినతులు మరియు ఫిర్యాదుల అంశాలపై పలు తీర్మానాలు చేసింది. ముఖ్యంగా వినియోగదారుల రక్షణ చట్టం 2019 అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ చూపడం లేదు, తద్వారా ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో చట్టం అమలు లోపభూయిష్టంగా ఉన్నందున అంతుచిక్కని కల్తీ బారిన పడి వినియోగదారులు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర నష్టానికి గురౌతున్నారు. గత దశాబ్దంగా అసలైన వస్తువనేది కనుమరుగై నూటికి నూరు శాతం కల్తీ మయమయ్యాయి. గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యాపారులు, అధికారులు , వినియోగదారుల ప్రతినిధులు కలిసిన సమావేశాలు మండల, జిల్లా, రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్, ప్రైస్ కమిటీ మీటింగ్స్ మరియు ఆహార సలహా సంఘాల సమావేశాలు ఉన్నతాధికారులు ,ప్రజాప్రతినిధులు మరియు మంత్రుల పర్యవేక్షణ లో జరిగి ఎప్పటికప్పుడు వినియోగదారుల సమస్యలు కల్తీ,తక్కువ తూకం, అధిక ధరలు, అధికార్ల సేవాలోపం లాంటి వాటి పరిష్కారాలు ప్రతి మూడు నెలలకొకసారి జరిగేవి. సమస్యల రేటు తక్కువగా ఉండేది. ప్రస్తుతం అలాంటి సమావేశాలు అన్ని ప్రభుత్వాలు ,అన్ని స్థాయిల్లో విధిగా జరపడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌరసరఫరాలు మరియు వినియోగదారుల మంత్రిని కోరాలని తీర్మానించింది. అలాగే అతి ముఖ్యమైన పర్యాటక రంగంలో వినియోగదారులు ఎంతో ఖర్చు మరియు శ్రమకోర్చి దేవాలయాలు, వారసత్వ కట్టడాలు, పురాతన నిర్మాణాలు చూడటానికి వచ్చిన వారికి వీటి స్థానంలో విధ్వంసాలు, ఆక్రమణ లు మాత్రమే దర్శనమిస్తున్నాయి, వీటి రక్షణకు ప్రత్యేక చట్టాలు, అధికార యంత్రాంగం , కోట్లాది రూపాయల ప్రజాధనవ్యయం ఉన్నా ఫలితం శూన్యం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికే ప్రాముఖ్యమైన కాకతీయుల కోట, కట్టడాలు స్వయంగా స్థానిక ప్రభుత్వ యంత్రాంగం తీవ్ర విధ్వంసానికి గురిచేస్తున్నా, వారసత్వానికి వారసులైన వినియోగదారులు ఫిర్యాదులు చేసినా విధ్వంసాలు ఆగడం లేదు ,జీతభత్యాల ఖర్చు మిగలడం లేదు. ఈ తీవ్రమైన అంశాన్ని ఆధారాలతో కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి మరియు పురావస్తు శాఖ "డైరెక్టర్ జెనరల్ " కి ఫిర్యాదుగా అందించి ,కారకులైన అధికారులు మరియు నిర్మాణ సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరడానికి తీర్మానించింది సదస్సు. తదనంతరం దక్షిణ ఏడు రాష్ట్రాల నుండి డిల్లీ కి వెళ్లాల్సిన సమితి ముఖ్యులను ఎంపిక చేసింది, ఈ బృందానికి సుదర్శన్ నేతృత్వం వహిస్తారని తెలిపారు.

## 47 వసంతాల జ్ఞాపకం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**చెన్నారావుపేట మార్చి 1 (ప్రజా జ్యోతి)**చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978-79 విద్యా సంవత్సరంలో 9వ తరగతి చదివిన విద్యార్థులు, దాదాపు 47 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి వచ్చి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.కాలం వేగంగా కదిలినా.. జ్ఞాపకాలు మాత్రం పదిలంగానే ఉంటాయని నిరూపించారు ఆ పూర్వ విద్యార్థులు.కార్యక్రమం ప్రారంభంలో, తమ నుంచి శాశ్వతంగా విడిపోయిన గురువులకు మరియు తోటి మిత్రులకు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కంది వీరభద్ర రెడ్డి, సూచన వీరస్వామి, మరియు చంద్రశేఖర్ లకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ... 47 ఏళ్ల తర్వాత కూడా విద్యార్థులందరూ ఒకచోట చేరడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. నాటి గురు–శిష్య సంబంధాలను గుర్తు చేస్తూ.. నేటి తరం విద్యార్థులు కూడా క్రమశిక్షణతో మెలగాలని, భావి భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో సీనియర్ సిటిజన్ క్లబ్ మండల ప్రెసిడెంట్ ఈగ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పూర్వ విద్యార్థులు గోల్కొండ అరుణ, సుధారాణి, విజయ, కొడం అరుణ, చందుల దేవమ్మ, పత్తి పూలమ్మ, నల్ల విజయ, బండారు సత్యం, కంది కృష్ణారెడ్డి, పత్తి అనంతరెడ్డి, గట్ల కిష్టయ్య, గంధం బుచ్చిరాములు, ముత్యం సాంబయ్య, గాబ్రియల్, పర్స నరసయ్య తదితరులు పాల్గొని తమ చిన్ననాటి ముచ్చట్లను పంచుకుంటూ ఆనందంగా గడిపారు.

## ఇందిరమ్మ రాజ్యం ఇదేనా

- ప్రభుత్వంపై బీసీ నేతల ఫైర్



**నల్లబెల్లి, మార్చి 01(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తూ, బహుజనులపై జులుం ప్రదర్శిస్తోందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి విమర్శించారు. ఆదివారం నల్లబెల్లిలో వైనాల వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్లను ప్రభుత్వం విస్మరించిందని, 42 శాతం రిజర్వేషన్ల హామీ ఎండమావిలా మారిందని మండిపడ్డారు.హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను కూల్చి పేదలను రోడ్డున పడేశారని, ఖమ్మం వెలుగుమట్లలో ముందస్తు భరోసా లేకుండా ఇళ్లు నేలమట్టం చేయడం అమానుషమని ధ్వజమెత్తారు.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనలో పసికందు మృతికి కారకులైన వారిని రక్షించేందుకు వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.వెలుగుమట్ల నిర్వాసితులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కుమ్మెర ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరిపి బాధితులకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ధర్మారం సాంబయ్య, వైనాల జంపయ్య, మధు, బొద్దుల దశరథం పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సైన్స్ దినోత్సవ వేడుక



**నల్లబెల్లి మండలం, మార్చి 1 (ప్రజా జ్యోతి)** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పీహెచ్ఎస్ నారక్కపేటలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థి బిల్ల అనిల్ రూపొందించిన ప్రొక్లైనర్ వర్కింగ్ మోడల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనిల్ చూపిన ప్రతిభకు ఉపాధ్యాయులు, సహవిద్యార్థులు అభినందనలు తెలుపుతూ ప్రోత్సహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా భావన పెంపొందేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. అలాగే రామతీర్థం ఎంపీపీ ఎస్ పాఠశాలలో కూడా సైన్స్ దినోత్సవం ఉత్సాహంగా జరిగింది. చిన్నారులు వివిధ శాస్త్రీయ ప్రయోగాలలో పాల్గొని తమ సృజనాత్మక ఆలోచనలను ఆవిష్కరించారు. విద్యార్థుల పరిశీలన, ఆసక్తి, ఆలోచనా శక్తిని పెంచేలా ప్రయోగాలు ఉపకరించాయని ఉపాధ్యాయులు తెలిపారు. చిన్నారుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో ఈ కార్యకలాపాలు కీలక పాత్ర పోషించాయి. పాఠశాల వాతావరణం శాస్త్ర స్ఫూర్తితో కళకళలాడింది. నారక్కపేట, రామతీర్థం రెండు పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చాయి.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన

- నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి.. దొంతి



**నల్లబెల్లి, మార్చి 1 (ప్రజా జ్యోతి):** మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి రహదారులు పునాది అని పేర్కొంటూ నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవ రెడ్డి మండలంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నాగరాజుపల్లి, ముచింపుల, రంగాపురం గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఈ పనులు చేపట్టారు. నాగరాజుపల్లెలో 8 లక్షలతో, ముచింపులలో 20 లక్షలతో, రంగాపురంలో 20 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ప్రజలు రోజూ ఎదుర్కొనే రాకపోకల సమస్యలు తగ్గించడంలో ఈ రోడ్లు కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో జరిగే విషయాలను తెలుసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత

- ఘనంగా స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం



**నల్లబెల్లి, మార్చి 1 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సృజనాత్మకతతో, ఆత్మవిశ్వాసంతో తమ ప్రాజెక్టులను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగన బోయిన రవి ప్రముఖ అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు కాలానికి అనుగుణంగా ముందుకు సాగాలని రవి సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రేమతో తోడ్పాటు అందించాలని అన్నారు. రోజూ పాఠశాలలో జరిగే విషయాలను తెలుసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తుచేశారు. పిల్లలకు ఇచ్చిన పనులను దగ్గరుండి పూర్తి చేయించాల్సిన అవసరం ఉందని సూచించారు. మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమాచారం కోసం పాఠశాల యాప్ ఉపయోగించాలని సూచించారు. పాఠశాల బోధనలో లోపాలుంటే నిర్మొహమాటంగా తెలియజేయాలని కోరారు. ఇదే విద్యార్థుల ప్రగతికి దోహదం చేస్తుందని చెప్పారు. తల్లిదండ్రుల సమయం, ప్రేమ విద్యార్థుల భవిష్యత్తుకు బలమని పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో మరింత నాణ్యమైన విద్య అందిస్తామని రవి చెప్పారు. ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభపై ఆనందం వ్యక్తం చేశారు. టీ ఎల్ ఎం ఎస్ పరికరాల ద్వారా నేర్చుకున్న విషయాలను విద్యార్థులు తల్లిదండ్రుల ముందే అద్భుతంగా చూపించారని అన్నారు. ఉపాధ్యాయుల బోధనను విద్యార్థులు స్పష్టంగా అర్థం చేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం పిల్లల్లో ధైర్యం, నైపుణ్యాన్ని పెంపొందించిందని పేర్కొన్నారు. డైరెక్టర్ కవిత బిక్షపతి, లీడ్ కోఆర్డినేటర్ బిక్షపతి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ప్రభ బండ్ల ఊరేగింపు పై ప్రత్యేకంగా నిఘ

- సబ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్




**నల్లబెల్లి, మార్చి 01(ప్రజా జ్యోతి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గీసుకొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఈనెల మూడవ తేదీన జాతరను పురస్కరించుకుని ఏర్పాటు చేసే ప్రభా బండ్ల ఊరేగింపుపై పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక నిఘా సారించింది. భక్తుల భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలను నల్లబెల్లి ఎస్సై వడిచర్ల గోవర్ధన్, ఆదివారం విడుదల చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

**››› నిర్వాహకులకు జారీ చేసిన ప్రధాన సూచనలు ఇవే**

ప్రభా బండ్లను కేటాయించిన స్థలాల్లోనే తయారు చేయాలి. బండికి బండికి మధ్య కనీసం 100 మీటర్ల దూరం పాటించాలి. అధిక ఎత్తు కారణంగా విద్యుత్ తీగలు తగిలే ప్రమాదం ఉన్నందున, ముందుగా తనిఖీ చేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత కలిగిన ఇంజనీర్ ద్వారా బండి సామర్థ్యాన్ని ధ్రువీకరించుకోవాలి. ప్రభలపై రాజకీయ పార్టీల జెండాలు ప్రదర్శించకూడదు. ఎవరినీ కించపరిచేలా లేదా రెచ్చగొట్టేలా నినాదాలు చేయడం, పాటలు ప్లే చేయడం నిషిద్ధం.ఊరేగింపులో డీజే వినియోగానికి అనుమతి లేదు. సాధారణ సౌండ్ సిస్టమ్‌లు వాడుకున్నా, అవి నిర్ణీత శబ్ద పరిమితికి లోబడి ఉండాలి.ప్రభల ఊరేగింపు సమయంలో అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాలకు ఆటంకం కలగకుండా చూడాలి. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలి.

మొత్తం ఊరేగింపు ప్రక్రియను సీసీటీవీ కెమెరాలతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తాయి.మద్యం సేవించి గొడవలు సృష్టించే వారిపై, భక్తులకు అసౌకర్యం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జాతరను విజయవంతం చేసేందుకు పోలీసు, రెవెన్యూ, విద్యుత్, దేవాదాయ శాఖలకు నిర్వాహకులు పూర్తిస్థాయిలో సహకరించాలని వారు కోరారు.

## శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న మంత్రులు

- మల్లూరు క్షేత్రాన్ని టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.



**మంగపేట మార్చి 1 ప్రజాజ్యోతి** మల్లూరు దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు లకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, డోలు వాయిద్యాల నడుమ పూర్ణకుంబంతో ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపి బలరాం నాయక్, పినపాక, భద్రాచలం, శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ సభ్యులు తెల్లం వెంకట్రావు లతో కలిసి దర్శించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మంత్రులకు, శాసన సభ సభ్యులకు ఆలయ విశిష్టతను వివరించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ మల్లూరు గుట్టలో స్వయంభుగా వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ములుగు ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రాలు నెలవై ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి , ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా మేడారం జాతరను అద్భుతంగా 200 సంవత్సరాల వరకు చెక్కు చెదరకుండా ఉండే విధంగా అభివృద్ధి చేసుకొని, మహా జాతరను గత నెల చివరిలో విజయవంతం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లోని దేవాలయాలను బాసర నుంచి భద్రాచలం వరకుగల పుణ్యక్షేత్రాలను టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటికి సంబంధించిన పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు.స్థానిక మంత్రి సీతక్క కోరిక మేరకు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని అద్భుతంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, తహశీల్దార్ తోట రవీందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

